
## స్వాగతం...

హెబ్రీయులకు 11లో చెప్పబడిన విశ్వాసపు వీరులని మనకి చూపించబోయే, మన శారీరక జీవితం కంటే మన ఆత్మీయ జీవితం ముఖ్యమైనది కాబట్టి, మనం ఒక విశ్వాసపు జీవితాన్ని ఎలా పొందాలో మనకి బోధించే అధ్యయనానికి దేవుని యందు విశ్వాసము ఉంచిన, దేవునితో మాట్లాడిన మరియు ఆయన కొరకు జీవించిన పాత నిబంధనలోని పురుషులను మరియు స్త్రీలను మనం చూడబోతున్నాం. వారు మన కొరకు ఉదాహరణలుగా వున్నారు. కొన్ని సార్లు మనుషులు చేసే మంచి పనుల నుండి మనం నేర్చుకుంటాము, ఇంకొన్ని సార్లు మనం వారు చేసే తప్పుల నుండి కూడా నేర్చుకుంటాము.

మనం దేవుని యందు విశ్వాసం గురించి మాట్లాడుకుంటున్నాం కాబట్టి, దాన్ని నిర్వచించడంతో ప్రారంభిద్దాం. విశ్వాసం అంటే ఏంటో మీకు తెలుసా? ఈ అధ్యయనం ఆధార పడ్డ ప్రధానమైన వచనం హెబ్రీయులకు గ్రంథం 11:1లో వుంది.




## కంఠస్థ వాక్యము

"విశ్వాసం అంటే ఒక వ్యక్తి నమ్మకంగా ఎదురు చూసే వాటిని గూర్చిన నిశ్చయత. కంటికి కనిపించని వాటి ఉనికి గూర్చిన నమ్మకం.." హెబ్రీయులకు11:1

బైబిల్ అనేది క్రైస్తవులందరికీ అతి ముఖ్యమైన గ్రంథం, కాని ఇదొక పెద్ద గ్రంథం. మీలో ఎందరు బైబిల్‌ని పూర్తిగా చదివారు? కొన్ని సంఘటనలు ఎక్కడ, ఎప్పుడు జరిగాయో తెలుసుకోలేకుండా వాటి గురించి అయోమయానికి గురయ్యేటంతటి పెద్ద గ్రంథం ఇది. ఈ విషయంలో మీకు సహాయం చేయడానికి హెబ్రీయులకు 11లోని కథల్ని సూచించడమే కాకుండా పాత నిబంధనని కూడా పునః సమీక్షించబోతున్నాం. దీనంతటినీ మన ఆత్మీయ జీవితాలకి వర్తింపజేయబోతున్నాం. తేదీల గురించి మరియు సంఘటనల గురించి మనం అయోమయానికి గురయ్యే వీలులేకుండా మనం పాత నిబంధనలోని పుస్తకాల పేర్లను, ముఖ్యమైన సంఘటనలను ఒక చారిత్రాత్మక క్రమపద్ధతిలో అమర్చి తెలుసుకుంటాము. పాత నిబంధనని అధ్యయనం చేయడానికి ప్రధానమైన కారణం ఈనాడు మన జీవితానికి నేరుగా వర్తించే అద్భుతమైన కథలు మరియు సూచనలు మనకు లభిస్తాయి కాబట్టి.

